నవభూమి
హైదరాబాద్
31 మే,2025 శనివారం|పేజీలు:7
www.epaper.navabhoomi.in



### కవిత ఎపిసోడ్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

# షాకింగ్ కామెంట్స్

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది
- తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు
- గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్
- కవిత ఎపిసోడ్ టీ కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు




**హైదరాబాద్ ప్రతినిధి-నవభూమి, మే 30:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని చెప్పారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.

గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని అన్నారు. కాళేశ్వరంలో ఎల్ అండ్ టీ కంపెనీ కూడా ముద్దాయిగా ఉందని చెప్పారు. తప్పు చేసి దొరికి కూడా తండ్రి, కొడుకులు(కేసీఆర్, కేటీఆర్) దబాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తప్పుచేసిన వారిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

# నేడు 'టీజేఎఫ్' రజతోత్సవ సభ

- వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ నేతృత్వంలో వేడుకలు
- తెలంగాణ జర్నలిస్టుల ఫోరం సంబురాలకు తరలిరావాలి
- విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ పిలుపు




**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 30:** తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ వేడుకలకు జర్నలిస్టులు తరలిరావాలని శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ పిలుపునిచ్చింది. శనివారం ఉదయం 10 గంటలకు నెక్లెస్ రోడ్డులోని జలవిహార్ లో నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో జర్నలిస్టులుగా మనం ఉద్యమంలో ముందు వరుసలో నిలిచి తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టిజెఎఫ్) వేదికగా 'తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు' అనే నినాదంతో కదం తొక్కామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములవడం మన తరం జర్నలిస్టుల అదృష్టంగా భావించాలని పేర్కొన్నారు. టిజెఎఫ్ ను స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకలకు శేరిలింగంపల్లి ప్రాంత జర్నలిస్టులందరం తరలివెళ్ళి సంబురాల్లో పాల్గొందామని తెలియచేశారు.

## ఎవరెస్టు బేస్ క్యాంపుకి

# తెలంగాణ డాక్టర్ల సాహస యాత్ర

- కూకట్‌పల్లికి చెందిన వైద్యుల బృందం ట్రెక్కింగ్‌లో పాల్గొని సాధించిన ఘనత
- హిమాలయాల హృదయంలో స్థానం సాధించిన వైద్య బృందం





**కూకట్‌పల్లి, మే 30, (నవభూమి ప్రతినిధి) :** మన తెలంగాణ వైద్యులు సేవా వృత్తిలోనే కాదు, శారీరక సాహసాల్లోనూ తమ ప్రతిభను చాటుతున్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ విజయంతో వైద్య సేవలందించే చేతులు ప్రపంచ శిఖరాన్ని తాకాయి. దీంతో హిమాలయాల హృదయంలో వారు స్థానం సాధించారు. హైదరాబాద్ కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన పదిమంది వైద్యులు, వివేకానంద నగర్ డివిజన్‌కి చెందిన డాక్టర్ వంశీ రెడ్డి నేతృత్వంలో నేపాల్‌లోని ప్రముఖ హిమాలయ పర్వత శ్రేణిలో ఉన్న ఎవరెస్ట్ బేస్ క్యాంప్ (ఎత్తు 5364 మీటర్లు) విజయవంతంగా అధిరోహించారు. అంతటితో కాక, బేస్ క్యాంప్‌కి పైగా ఉండే కాలపత్తర్ (5555 మీటర్లు) ఎత్తుకు చేరుకొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఇది సాధారణ ప్రయాణం కాదు. మానసిక ధైర్యం, శారీరక దృఢత్వం, ఎత్తుల వాతావరణానికి తట్టుకొనే శక్తి అవసరమయ్యే సాహస యాత్ర గా చెప్పవచ్చు.

ఈ యాత్రను వారు మే 29 అంతర్జాతీయ ఎవరెస్ట్ డే సందర్భంగా ప్రత్యేకంగా ప్రారంభించారు. ఇదే రోజున 1953లో ఎడ్మండ్ హిల్లరీ, టెన్జింగ్ నార్గేలు ఎవరెస్ట్ శిఖరాన్ని తొలి సారిగా అధిరోహించారు. ఆ చరిత్రను స్మరించుకుంటూ తెలంగాణ వైద్యుల బృందం ఈ ట్రెక్కింగ్ ద్వారా వారికి నివాళులు అర్పించారు.

సాహస యాత్ర చేసిన బృందంలో వైద్యులు డా. వంశీ రెడ్డి, డా. కేదర్ వంశీధర్, డా. ప్రదీప్ రెడ్డి, డా. కమలాకర్, డా. పవన్, డా. రమేష్, డా. కృష్ణ, డా. శివ, డా. మల్లికార్జున్, డా. సునీల్ లు పాల్గొన్నారు. వీరు రోజువారీ జీవితంలో శస్త్రచికిత్సలు, వైద్య సేవలు అందించే వారే. అలాంటి వారే ఎత్తైన పర్వతాల్లో ఆక్సిజన్ తక్కువగా ఉండే భూభాగాల్లో పయనించడం అరుదైన విషయం. వారిలో పలువురు తొలిసారిగా ఇటువంటి అంతర్జాతీయ సాహస యాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్రలో వారు ఎదుర్కొన్న వాతావరణ పరిస్థితులు, శారీరక ఒత్తిడి, మానసిక స్థైర్యం వీటన్నింటినీ అధిగమించి విజయం సాధించారు. ఈ ఘనతతో తెలంగాణ వైద్యులు ప్రపంచానికి ఒక సందేశం ఇచ్చారు సేవ మాత్రమే కాదు, సాహసానికి కూడా మేమే ఆదర్శం అని. వైద్య రంగానికి గౌరవం తీసుకొచ్చిన ఈ డాక్టర్ల బృందానికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

డాక్టర్ వంశీ రెడ్డి మాట్లాడుతూ...ఈ ట్రెక్కింగ్ ద్వారా మేం కేవలం శారీరకంగా కాకుండా మానసికంగా సైతం బలపడగలిగాం. వైద్య వృత్తిలో ఒత్తిడిని తట్టుకొని సేవలందించే ప్రతి డాక్టర్‌కు ఇది ఒక జీవన మార్గం చూపే అనుభవం అని పేర్కొన్నారు. జాతీయ పతాకాన్ని ఎత్తులో ఎగురవేయడం జీవితంలో మర్చిపోలేని క్షణం అన్నారు

# జోనల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

2



# జూన్ 3న గోల్డెన్ జుబిలీ సెమినార్ హాల్‌లో జెఎన్‌టీయూ హెచ్ కన్వొకేషన్



**కూకట్‌పల్లి మే 30, (నవభూమి ప్రతినిధి) :** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జెఎన్‌టీయుహెచ్), హైదరాబాద్ పదమూడవ వార్షిక కన్వొకేషన్‌ను జూన్ 3, 2025న ఘనంగా నిర్వహించనుంది. ఈ సందర్భంగా కన్వొకేషన్‌కు సంబంధించి ఏర్పాట్లు, కార్యక్రమ వివరాలను తెలియజేయడానికి జూన్ 1, 2025 (ఆదివారం) ఉదయం 11:30 గంటలకు ప్రత్యేక మీడియా సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశం కొత్త అడ్మిషన్ బ్లాక్‌లోని గోల్డెన్ జుబిలీ సెమినార్ హాల్‌లో జరగనుంది. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కోసం ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో కన్వొకేషన్‌కు సంబంధించిన ముఖ్యమైన అంశాలను విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు వివరించనున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి ఇంజినీరింగ్, టెక్నాలజీ, ఫార్మసీ, మేనేజ్‌మెంట్ వంటి విభాగాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఈ కన్వొకేషన్‌లో డిగ్రీలు ప్రదానం చేయనున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. కార్యక్రమానికి హాజరైన మీడియా ప్రతినిధులను సమావేశానంతరం ఏర్పాటు చేసిన లంచ్‌లో పాల్గొనాలని కూడా రిజిస్ట్రార్ ఆహ్వానించారు. ఈ కన్వొకేషన్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు జూన్ 1న జరగబోయే మీడియా సమావేశంలో వెల్లడించనున్నట్టు విశ్వవిద్యాలయం తెలిపింది

# పటోళ్ల నాగిరెడ్డి వివాహ మహోత్సవానికి పలువురు కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు





**కూకట్‌పల్లి, మే 30, (నవభూమి ప్రతినిధి) :** కూకట్‌పల్లి నియోజకవర్గం ఎ బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి వివాహ మహోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రముఖులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కూకట్‌పల్లి అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ పుష్పారెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లు సుధాకర్ రెడ్డి, నరసింహ యాదవ్, అనిల్ తదితరులు ప్రత్యేకంగా హాజరై పి. నాగిరెడ్డికి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ ప్రేమాభిమానాలను వ్యక్తపరిచారు. వివాహ వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని పి. నాగిరెడ్డి స్వాగతించారు. పి. నాగిరెడ్డి దంపతులకు ఆశీర్వాదాలు తెలియజేసిన వారంతా...వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా, అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు.

# కలం కవాతు...

ఇది తెలంగాణ జర్నలిస్టుల కలం కవాతు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు. జర్నలిజం వొక పవిత్రమైన వృత్తి. తెలంగాణ జర్నలిస్టు ఈ వృత్తికి నిలువెత్తు నిదర్శనం. నిఖార్సయిన నిర్వచనం. తెలంగాణ రాజకీయ, సాంస్కృతిక, సామాజిక మాయిముంతకు దర్పణం.

నైజాం రజాకార్లనెదిరించి రాజీపడక ప్రాణాలర్పించిన శోయబుల్లాఖాన్ వారసుడు తెలంగాణ జర్నలిస్టు. సమ సమాజ నిర్మాణమే అన్ని అనర్థాలను రూపుమాపుతుందని నమ్మి.. ఆ నమ్మకపు కార్యాచరణలో అమరుడైన గులాం రసూల్ ఆశయ సాధకుడు తెలంగాణ జర్నలిస్టు. ఉద్యమకారుల కంటిరెప్పై స్వయం పాలనకోసం సాగుతున్న తెలంగాణ రాష్ట్ర పోరులో వొక నిరంతర నిఘానేత్రం తెలంగాణ జర్నలిస్టు. అంబట్ల తెడ్డోలె తెలంగాణ ఉద్యమంలో సబ్బండ జాతులను కలుపుకపోయే బాధ్యతను నిర్వహిస్తున్నవాడు తెలంగాణ జర్నలిస్టు. ఆరు దశాబ్దాల తెలంగాణ ఆరాట పోరాటాలకు అంతస్సారం తెలిసిన తెలంగాణ అంతరంగం తెలంగాణ జర్నలిస్టు. అందుకే.. 'తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు' పోరు పతాక ఎత్తిండు. ఆనాటి నుంచి ఈనాటి దాకా పెన్నుపత్తికి పదునుపెట్టి దానికి ఉద్యమ జండాను కట్టి కలం కవాతు చేస్తున్నడు. పెన్నులను పెట్రోలుతో నింపి తమ రాతలతో ఉద్యమ దివిటీలెలిగిస్తున్నరు.

గుణాత్మక దిశవైపు అడుగులేసిన 1996 నాటి తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు ఇదే జర్నలిస్టు ప్రస్థానం. 2001లో మొట్టమొదట ఆవిర్భవించిన తెలంగాణ సంఘం తెలంగాణ జర్నలిస్టుల ఫోరం. జర్నలిస్టుల సంఘాలకు, సంస్థల నిర్మాణాలకు అతీతంగా తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఏర్పడ్డ తెలంగాణ జర్నలిస్టుల ఐక్య సంఘటన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం. ఇది తెలంగాణ జర్నలిస్టుల కూడలి. ఐక్యవేదిక. దశాబ్దకాలంగా అలుపెరుగని ఆరాట పోరాటాలతో ఉద్యమవీరుల కంటికి రెప్పోలే కాపాడుకుంటున్నది టీజేఎఫ్. తెలంగాణ ఉద్యమకారుల ఐక్యత కోసం తాను తటస్థంగా వున్నది.

తెలంగాణ జర్నలిస్టు తనను తాను సరిచూసుకుని జర్నలిస్టుగా తెలంగాణ కంటిరెప్పై ఉద్యమాన్ని కాపాడడం కోసం మరింత అప్రమత్తతో మెలగడానికే ఈ కలం కవాతు..ఇదొక ఉద్యమ గళం

వ్యక్తులుగా బతుకుతున్న క్రమంలో ఆయా సామాజిక ఆధిపత్య సాంస్కృతిక అవలక్షణాల ప్రభావం వుంటుందనేది వాస్తవం. ఈ వాస్తవం నుంచి బయటపడి, తాను నమ్మిన ఆశయం కోసం పనిచేస్తూ వార్తావ్యవసాయం చేస్తున్న జర్నలిస్టులకు, తాను నమ్మిన సిద్ధాంతాలకు రాజీ పడకుండా, అవసరమొస్తే ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన పాత్రికేయ అమరులకు, తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ప్రాణాలర్పించిన, జీవితాలను అర్పిస్తున్న జర్నలిస్టులకు ఈ కలం కవాతును అంకితమిస్తున్నాం.

తెలంగాణ ఉద్యమం బలోపేతానికి, మా కార్యాచరణను మరింతగా పదును పెట్టుకోవడానికి, నిరంతర ఆత్మ విమర్శతో జర్నలిస్టు బాధ్యతతో తెలంగాణ జర్నలిస్టుగా అదనపు బాధ్యతను నిజాయితీగా, ఆత్మసాక్షిగా



నిర్వహించేందుకు నిరంతరం స్వీయ స్పృహ కలిగి వుంటామని, తెలంగాణ ఉద్యమంలో సమన్వయ కర్తగా మా పాత్రను నెరవేరుస్తామని, తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులని ప్రమాణం చేస్తూ.. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం చేస్తున్న కలాల లాంగ్ మార్చ్... కలం కవాతును వినండి... జర్నలిస్టులు ఉద్యమ కెరటాలై మొట్టమొదటిసారిగా సృష్టించిన చరిత్రను కనండి. ఇదే కలం కవాతు..

**అల్లం నారాయణ**
**కన్వీనర్, తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం**

# జోనల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

## ■ జడ్సీ హేమంత్ భోరడేను సత్కరించిన పిఏసి చైర్మన్ గాంధీ





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 30:** శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన భోర?డే హేమంత్ సహదేవరావును పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం జోనల్ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ జడ్సీని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న వివిధ సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జోనల్ కమీషనర్ తో చర్చించారు. పెండింగులో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని చెప్పారు. వర్షాకాలంలో దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, అన్నివేళలా అప్రమత్తంగా ఉండేలా మాన్ సూన్ సిబ్బందిని ఆదేశించాలని జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డే దృష్టికి ఎమ్మెల్యే గాంధీ తీసుకెళ్లారు

# అండర్ పాస్,సర్వీస్ రోడ్డు సౌకర్యం కల్పించాలని రైతుల ఆందోళన

**ఏర్రుపాలెం,నవభూమి,మే 30:** గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన ఉన్న తమ వ్యవసాయ భూముల్లోకి వెళ్ళటానికి దారి సౌకర్యం కల్పించాలంటూ మాజీ ఎంపీటీసీ షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో ఎర్రుపాలెం రైతులు శుక్రవారం రహదారిపనులను అడ్డుకొనిరాస్తారోకో ఆందోళననిర్వహించా రు.రైతులు రోడ్డుపై బైఠాయించి హైవేకు వచ్చే లారీలను అడ్డుకోవడంతో హైవే సిబ్బంది వచ్చి రైతు రైతులతో మాట్లాడా రు.ఈ సందర్భంగా రైతులు నాగపూర్ టు అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం చేయడంవల్ల తమవ్యవసాయ భూము ల్లోకి వెళ్ళుటకు సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు.ఇంతకుముందు తమ పొలాలకు వెళ్ళటానికి రెండు డొంక రోడ్లు ఉండేవని వాటిని ఈ హైవే రోడ్డు మట్టితో నింపి వేశారని తెలిపారు.హైవే రోడ్డు నిర్మాణం జరిగితే తమ పొలాలకు వెళ్లడానికి డొంక రోడ్లు బుడిపోవడంతో దారి ఉండదని తమకు ముందుగా సర్వీస్ రోడ్డు ఏర్పాటుచేసి హైవే రోడ్డు నిర్మాణ పనులు చేయాలని రైతులు డిమాండ్ చేశారు.ఇప్పటికేరెండు పంటలు పండే వ్యవసాయ భూములు కోల్పోయా మని ఈ రోడ్డు నిర్మాణం వల్ల మిగిలిన వ్యవసాయ భూముల్లో వ్యవసాయం చేసుకోవడానికి వెళ్లడానికి సుమారు 150 నుండి200 ఎకరాల రైతులకు దారి లేకుండా పోతుందన్నారు.గ్రీన్ ఫీల్డ్ హైవే కి అనుసంధానంగా సర్వీస్ రోడ్డు నిర్మించి రైతులకు న్యాయం చేయాలన్నారు. రాస్తా రోకో వద్దకు చేరుకున్న హైవే సీనియర్ ఇంజనీరింగ్ అధికారులు బత్తయ్య, నాగేశ్వరరావు రైతులతో మాట్లాడి ఈ విషయాన్ని ఎన్ హెచ్ అధికారులకు తెలియజేస్తామని, రోడ్డునిర్మాణం చేస్తామని చెప్పడంతో రైతులుఆందోళన విర మించారు

# ఆదర్శనగర్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కరించడానికి కృషి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మే 30:** అల్వాల్ డివిజన్ ఆదర్శనగర్ లో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను అధికారులతో కలసి కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించారు .నాణ్యతతో కూడిన పనులను చేపట్టాలని తొందరలో పనులను పూర్తి చేయాలని అధికారులను కోరారు మిగిలిన పనులను కూడా పూర్తి చేయాలని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో డి ఈ ప్రశాంతి ఏఈ వరుణ్ దేవ్ స్థానికులు యాదగిరి గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు

# సీసీ రోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు

### ఉప్పల్ హిల్స్,శ్రీ హసాయి కాలనీ అభివృద్ధి పనులకు రూ.90 లక్షల నిధులు

### నిధుల మంజూరు పత్రాలను అందచేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ డివిజన్‌లోని కాలనీలలో సీసీ రోడ్లు అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ అభివృద్ధికి కావాల్సిన నిధులను తెప్పిస్తూ పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని ఉప్పల్ హిల్స్,శ్రీ హసాయి కాలనీ లో సీసీ రోడ్ నిర్మాణానికి రూ.90 లక్షల నిధుల మంజూరు అయ్యాయి. శుక్రవారం ఉప్పల్ హిల్స్ , కురుమ నగర్,శ్రీసాయి కాలనీ వాసులకు మంజూరు పత్రాలను మందుముల పరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. ఈకార్యక్రమంలో దుర్గం నవీన్ యాదవ్,పి,రామచందర, గోవిందు, మహేందర్, అనిత, సుధాకర్ రెడ్డి, టి విజయ సింగ్, సత్యనారాయణ చారి, అక్కు రవి, నాగరాజు, శ్రీనివాసు, నాగరాజు యాదవ్, వెంకటేష్, చందు , విమల్ ,హుస్సేన్ ఇతరులు పాల్గొన్నారు

# నాట్యకారులు నాట్యం చేసే స్థలాన్ని చాలా పవిత్రంగా భావిస్తారు

- శ్రీ నాట్య శిల్పి ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ వాసుకి శ్రీనివాస్
- ఘనంగా ముగిసిన నాట్య శిల్ప ఆర్ట్స్ అకాడమీ 35వ ఉచిత నాట్య శిక్షణ ముగింపు శిబిరం వేడుకలు
- ఆకట్టుకున్న చిన్నారుల కూచిపూడి, భరతనాట్యం, జానపద దాండియా నృత్యాలు





**కూకట్‌పల్లి, మే 30, (నవభూమి ప్రతినిధి) :** నాట్య కళాకారులు నాట్యం చేసే స్థలాన్ని చాలా పవిత్రంగా భావిస్తారని శ్రీ నాట్య శిల్పి ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ వాసుకి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో నాట్య శిల్ప ఆర్ట్స్ అకాడమీ 35వ ఉచిత నాట్య శిక్షణ ముగింపు శిబిరం వేడుకలు శుక్రవారం రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ లో నాట్య సెల్ఫీ ఆర్ట్స్ అకాడమీ ఉచిత శిక్షణ పొందిన వంద మంది పైగా చిన్నారులు పాల్గొని మహా నృత్యోత్సవం, కూచిపూడి, భరతనాట్యం, జానపద దాండియా నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఔత్సాహిక కళాకారులు చక్కటి కీర్తనలకు లాయబద్ధంగా అడుగులు వేసి అందరినీ మెప్పించారు. ఈ సందర్భంగా వాసుకి శ్రీనివాస్ మాట్లాడుతూ నృత్యాన్ని వినోదం కోసం కాక అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రదర్శిస్తారన్నారు. చూసేవారికి కూడా భక్తి భావం కలగాలన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు, అకాడమీ డైరెక్టర్ పుష్పలత, సంఘ సేవకులు లాయర్ సర్దార్ హర్ బిందార్ సింగ్, చేగురి మహేందర్, సనత్ నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కొండ లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న అవార్డు ఇవ్వాలి

### కొండ లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్ వినతి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 30:** శుక్రవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ తెలంగాణ జాతిపిత అని ఆశ్చర్యకొండ లక్ష్మణ్ బాపూజీ ప్రస్థానం గురించి పార్యపుస్తకాల్లో బోధించే విధంగా ఆయన జీవిత చరిత్రను పొందుపరచాలని కోరారు జాతీయ ఉద్యమాల్లో ప్రథమంగా అరెస్టు 1938లో అయ్యారని నిజం రాష్ట్ర పద్మశాలి యువజన సంఘంలో చేరి నిజం రాష్ట్రంలో 500 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేపట్టిన ఘనత కొండ లక్ష్మణ్ బాపూజీకి దక్కుతుందని ఆయన చెప్పారు చేనేత కార్మికుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగా పనిచేశారని ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెల్పొందారని ఒకసారి రాష్ట్రమంత్రిగా పనిచేసే ఒకసారి డిప్యూటీ స్పీకర్గా మంత్రిగా విశేష సేవలు అందించారని ఆయన తెలిపారు తెలంగాణ జాతిపిత ఆశ్చర్య కోన లక్ష్మణ్ గౌరవాన్ని కాపాడుకుంటూ ఆయన ఆశయాలను సాధించడానికి ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం రెండు రాష్ట్రాలుగా విడిపోయి కలిసిందామని బోధించిన గొప్ప దానికి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ యుపిఎస్ చైర్ పర్సన్ సోనియాగాంధీకి రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు కలిసి తెలంగాణ రాష్ట్ర అవకత గురించి ఆయన వివరించారని తెలిపారు జూన్ రెండో తేదీన తెలంగాణ ఆవరణ దినోత్సవం సందర్భంగా ట్యాంక్బండ్ మీద బాపూజీ విగ్రహం వద్ద సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు ప్రజాసంఘాల నేతలు వివిధ రాజకీయ ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది జగదీష్ తో పాటు పలు నేతలు పాల్గొని ప్రసంగించారు

### బీజేవైయం రాష్ట్ర నాయకుడు

# సాయికుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేతలు



**కూకట్‌పల్లి, మే 30, (నవభూమి ప్రతినిధి) :** బీజేవైయం రాష్ట్ర నాయకుడు అక్కినపల్లి సాయికుమార్ జన్మదినం సందర్భంగా బీజేపీ నేతలు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఆయన సేవలను ప్రశంసిస్తూ ఆయనకు ఆయురారోగ్యాలు, రాజకీయ ప్రగతిని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ కొరడాల నరేష్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...సాయికుమార్ పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న యువనేతన్నారు. ఆయన నాయకత్వం యువతలో విశ్వాసం నింపుతోందన్నారు. ఇలాంటి యువ నాయకుడు బీజేపీలో ఉండడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లంగటి నరేందర్ రెడ్డి, బీజేవైయం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్, రాష్ట్ర నాయకులు శ్రీనాథ్, హరీష్ రెడ్డి, కూకట్‌పల్లి డివిజన్ బీజేవైయం అధ్యక్షుడు అవినాష్ పటేల్, పార్టీ నేతలు లోకేష్, సిద్ధార్థ్, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు. వారు కూడా సాయికుమార్‌కి పుష్పగుచ్ఛాలు అందిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువనేత సాయికుమార్ మాట్లాడుతూ...మీ అందరి ఆశీర్వాదాలతోనే నేను రాజకీయంగా ఎదుగుతున్నానన్నారు. ప్రజల కోసం, పార్టీ కోసం మరింత కృషి చేస్తానని మాటిస్తున్నాను అని చెప్పారు

# ఘనంగా ముగిసిన నాట్య శిల్పి ఆర్ట్స్ అకాడమీ ఉచిత నాట్య శిక్షణ ముగింపు వేడుకలు, ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు





**కూకట్‌పల్లి, మే 30, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర భాష, సంస్కృతిక శాఖ సౌజన్యంతో నాట్య శిల్పి ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన 35వ ఉచిత నాట్య శిక్షణా శిబిర ముగింపు కార్యక్రమం రవీంద్ర భారతిలో ఘనంగా జరిగాయి. కూకట్పల్లి, సనత్ నగర్ కేంద్రాల్లో శిక్షణ పొందిన వంద మందికిపైగా చిన్నారులు మహా నృత్యోత్సవంలో భాగంగా కూచిపూడి, భరతనాట్యం, జానపద దాండియా నృత్యాలతో ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను అలరించారు. ఈ సందర్భంగా నృత్య కళాకారుల కృషిని గుర్తుచేస్తూ నాట్య శిల్పి ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ వాసుకి శ్రీనివాస్ మాట్లాడుతూ...నాట్యం వినోద సాధన మాత్రమే కాక, భక్తి, శ్రద్ధలతో చేసే పవిత్ర కళ. నాట్యం చేసే వేదికను కూడా కళాకారులు దేవాలయంగా భావిస్తారన్నారు. ఈ భావన ప్రేక్షకుల్లోకూ ప్రవహించడం నాట్యం యొక్క సారస్వత లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు, అకాడమీ డైరెక్టర్ పుష్పలత, సంఘ సేవకులు లాయర్ సర్దార్ హర్ బిందార్ సింగ్, చేగురి మహేందర్, సనత్ నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు ప్రతి ఒక్కరికి యోగ అభ్యసనం చేయించాలి

**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, మే 30:** అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టెంపుల్ అల్వాల్లో ఆయుష్ విభాగం వారు వైద్యాధికారి డాక్టర్ శైలజ, డాక్టర్ అనగ్, యువతకు యోగ పై దాని ఆవశ్యకత, ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో యువతలో భావితరాల వారికి యోగ అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం 25 రోజుల పాటు యోగ పై అవగాహన కల్పిస్తున్నట్లు డాక్టర్ శైలజ తెలిపారు. వచ్చే నెల జూన్ లో 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రేణుక, రాధిక, అనురాధ మరియు సిబ్బంది పాల్గొన్నారు





# పథకాలపై సౌత్ ఈస్ట్ జోన్‌కు చెందిన రాష్ట్రాల సమావేశం

■ హైదరాబాదులోని తాజ్ డెక్కన్ హొటల్లో పి.ఎం. జన్మన్ ధర్తి ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ అనే కేంద్ర పథకాలపై సౌత్ ఈస్ట్ జోన్‌కు చెందిన రాష్ట్రాల సమావేశం






**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 30:** కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఛత్తీస్గడ్, ఒడిషా, తెలంగాణ రాష్ట్రాల గిరిజన సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో తెలంగాణ పంచాయితీరాజ్ శాఖామాత్యులు డా, ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ ఎస్డీఎఫ్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడంతో పాటు రాష్ట్ర గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేల పై చిలుకు పక్కా గృహాలను కట్టిస్తున్నది అని చెప్పారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ఇందిరా సౌర గిరి జల వికాసం" పథకం పేరిట పోడు భూముల పట్టాలు పొందిన

గిరిజన రైతుల భూములను సేద్యం చేసుకునేందుకు వీలుగా సౌర విద్యుత్తు - పంపుసెట్లను అందించడం ద్వారా నీటి పారుదల వసతులను కల్పిస్తున్నది అని తెలిపారు. గిరిజనులు అడవిలోనే నివసిస్తారు కాబట్టి వారి అభివృద్ధికై చేపట్టే కార్యక్రమాలను అడ్డుకోకుండా ఫారెస్ట్ డిపార్ట్మెంటు చట్టాలను సంస్కరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు మాట్లాడుతూ పి.ఎం. జన్మన్ ధర్తి ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ స్కీములలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, ఆ దిశలో పయనిస్తున్నామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్న ప్రతి పథకం ఫలితాలు అడవుల్లో జీవిస్తున్న ప్రతి గిరిజనుడికి అందుతుందని అన్నారు. కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ మనీష్ ఠాకూర్ పాల్గొన్న రాష్ట్రాలలో పథకాల అమలు తీరును సమీక్షించడంతో పాటు ఆయా పథకాలను ఇంకా సమర్ధవంతంగా ఎలా అమలుపరచాలో పలు సూచనలు చేశారు. తెలంగాణలో అమలు జరుగుతున్న పథకాలను ప్రశంసించారు. కార్యక్రమాన్ని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా? ఎ. శరత్ సమన్వయం చేయగా, ట్రైఫైడ్ ఎండీ శ్రీ హృదేశ్ కుమార్, ఛత్తీస్ఘడ్ గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ సోన్ మోని బోరా, ఒడిషా గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు పోమ తుడు, తెలంగాణ ఐటీడీఏల ప్రాజెక్టు ఆఫీసర్లు, తెలంగాణ పదిహేడు డిపార్ట్మెంట్ల ఉన్నతాధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు శ్రీ వి. సర్వేశ్వర్ రెడ్డి, ఛీఫ్ ఇంజనీర్ శ్రీ శంకర్, జీసీసీ జీఎం శ్రీ వి. సీతారామ్, టీసీఆర్ టీఐ డైరెక్టర్ డా. వి. సముజ్వల తదితర






# అమెరికా డెలావేర్‌లో ఘనంగా బీఆర్ఎస్ రజతోత్సవానికి సన్నాహాలు

■ మాజీ ఎమ్మెల్యేలు, నేతలతో కలిసి పాల్గొన్న మాధవరం రంగారావు






**కూకట్‌పల్లి, మే 30, (నవభూమి ప్రతినిధి) :** డల్లాస్‌లో జూన్ 1న జరగబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు డెలావేర్‌లో సన్నాహక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, గాదరి కిషోర్, క్రాంతి కిరణ్ చంటి, పైలట్ రోహిత్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గ్యదారి బాలమల్లు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్క సుమన్, పైలట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని తొలిసారిగా ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దశాబ్ద కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశంలోనే ముందంజలోకి తీసుకెళ్లారని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి నెట్టేసిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్‌నే తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని తెలిపారు. డల్లాస్‌లో జూన్ 1న జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవం, తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. అమెరికాలోని అన్ని ప్రాంతాల నుంచీ ఎన్నారైలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ పిన్న, అనుదీప్ దిద్ది, ప్రమోద్ చెవ్వ తదితర బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఉప్పల్‌ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ - నవభూమి:** ఉప్పల్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం హబ్సిగూడ డివిజన్ పరిధిలోని మధురా నగర్ లో కోటి 7 రూపాయల నిధులతో అలాగే 40 లక్ష రూపాయల నిధులతో బృందావన్ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేతన,కాలని వాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అక్షయ టిఫిన్స్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్ - నవభూమి:** డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ టిఫిన్స్ ఫ్యామిలీ రెస్టారెంట్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ సందర్భంగా నిర్వాహకులు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం : కార్పొరేటర్ బన్నాల

**ఉప్పల్ -నవభూమి:** చిల్కానగర్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తన కార్పొరేటర్ కార్యాలయంలో చిల్కానగర్ నివాసి శంకరయ్య కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరమని అర్హులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధిత కుటుంబాలకి ఎక్కువ డబ్బులు అందేలా ప్రత్యేక చొరవ చూపుతున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఎద్దుల కొండల్ రెడ్డి,ముద్దం శ్రీనివాస్ యాదవ్,శ్యామ్,బంటి గౌడ్, మొదలగువారు పాల్గొన్నారు



# బండారి రాజిరెడ్డి బాటలో నడుస్తా

■ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డిని కోల్పోవడం బాధాకరం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏఎస్ రావు నగర్‌లో జరిగిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన అన్నారు. తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి,కాసం మహిపాల్ రెడ్డి, సీనియర్ సిటిజన్ ప్రతినిధులు రవీంద్ర నాథ్,టాగూర్,రామ్ మోహన్ రావు,శంకర్ రావు, సూర్య నారాయణ,కృష్ణ మూర్తి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ ఏర్పాటు

■ రాష్ట్ర అధ్యక్షులుగా దరువు అంజన్న

■ రాష్ట్ర చైర్మన్‌గా అన్వోజు వెంకటేష్

■ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నకరికంటి కిరణ్





**కుత్బుల్లాపూర్ - మే 30:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా ఆడి పాడి తెలంగాణ రావడంలో కీలక పాత్ర వహించింది కళాకారులే అని చైర్మన్ గా ఎన్నికైన అనూవోజు వెంకటేష్ అన్నారు, హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా ఎన్నుకోబడిన ప్రజా ఉద్యమకారుడు, ఉస్మానియా ఉద్యమ ధీరుడు దరువు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ లో కళాకారులకు పెద్దపీట వేస్తానని ప్రగల్భాలు పలికిన టిఆర్ఎస్ ప్రభుత్వం 500 మందికి ఉద్యోగాలు కల్పించి మిగతా అసలైన కళాకారులకు అన్యాయం చేసిందని, పది సంవత్సరాలుగా ఏండనకా,వాననక ఉద్యమాలు కొనసాగిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వహించిందని, కనీసం ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించి వారి జీవితానికి భరోసా కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు, వర్కింగ్ ప్రెసిడెంట్ నకరెకంటి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినవిధంగామాటనిలుపుకోవాలని నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు, ఈ సందర్భంగా కమిటీని ప్రకటించారు,తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా దరువు అంజన్న, ఉద్యమ కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్గా అనువోజు వెంకన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా నకరెకంటి కిరణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గజ్వేల్ ప్రతాప్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జువ్వాజి ప్రవీణ్, మట్టెడ కవిత, సహాయ కార్యదర్శిగా పేరాల యాదగిరి, పాలాటి రాజు, కోంద్ర కుమార్,ప్రచార కమిటీ కార్యదర్శులుగా నకిరేకంటి చిరంజీవి, బానోతు నర్మదా, ఎండి హైమద్, గణేష్,సోషల్ మీడియా ఇన్చార్జిలు కొండకూరి రాజు, పాట రాజశ్రీ, పల్లికొండ దత్తు,కోల వెంకట్, సన్నీ సందీప్,సంయుక్త కార్యదర్శులుగా గుడాల సత్యనారాయణ, పందిరి సైదులు, సిద్దిపేట శ్రీనివాస్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శులుగా మోతె రమేష్,గంగాధర్ నాయక్,పాట మహేష్, దబిడ పుష్పలత, కొంకటి రాజేశ్వరి, పరకాల రామా, కోశాధికారులుగా ఎండి సలీం, మహంకాళి శారద, కార్యవర్గ సభ్యులుగా కలవేని కృష్ణవేణి, రానింగు సరస్వతి, అబ్రహామ్ చిట్టిబాబు, దొంగ్రి సంతోష్,గణేష్, పిట్టల ఉమాపతి, శ్రీనివాస్ యాదవ్, తదితరులను ఎన్నుకొన్నారు



# దేవాలయాలు ఆధ్యాత్మికకు దోహదం





**కుత్బుల్లాపూర్ - మే 30:(నవభూమి ప్రతినిధి)** దేవాలయాలు సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా సమాజాన్ని ఒకటిగా చేర్చే కేంద్రాలు - బి.ఆర్.ఎస్.పార్టీవిప్ఎమ్మెల్యే కె.పి.వివేకానంద. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్-124 పరిధిలోని శివమ్మ కాలనీలో గల శ్రీ రామాలయ 4వ వార్షికోత్సవాన్ని శ్రద్ధాభక్తులతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, కల్యాణోత్సవం వంటికార్యక్రమాలునిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గౌరవ అతిథులు ఆలయాన్ని సందర్శించి "ఇలాంటి కార్యక్రమాలు భక్తుల ఐక్యత ఆధ్యాత్మికశ్రద్ధకునిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు

నవభూమి
www.epaper.navabhoomi.in

# అల్వాల్ పోలీస్ స్టేషన్లో తనిఖీలు నిర్వహించిన డిసిపి కోటిరెడ్డి







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మే 30:** అల్వాల్ పోలీస్ స్టేషన్ లో మేడ్చల్ డి సి పీ కోటిరెడ్డి తనిఖీలు నిర్వహించారు . తనిఖీల అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో మొక్కలు నాటారు. శుక్రవారం మధ్యాహ్నం అల్వాల్ పోలీస్ స్టేషన్ లో రికార్డులను తనిఖీ చేసి సెక్టరు వారిగా సబ్ ఇన్స్పెక్టర్ అని పిలిచి వారి వారి ప్రాంతంలో జరుగుతున్న కారణాలు లా అండ్ ఆర్డర్ సమస్యలు ట్రాఫిక్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు

# రాజ్యసభ సభ్యులు డాక్టర్ కేవీపీ రామచందర్ రావును మర్యాదపూర్వక కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు



**ఉప్పల్ - నవ భూమి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య సలహాదారులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.వి.పి. రామచంద్ర రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడ బోయిన గిరిబాబు, ఉప్పల్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మురళి గౌడ్,మాజీ యూత్ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్ తదితరులు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత పరిస్థితిపై చర్చించడం జరిగింది

# కుత్బుల్లాపూర్‌లో టిజేయు యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్







**కుత్బుల్లాపూర్ - మే 30:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ నూతన కార్యాలయం నియోజకవర్గ జర్నలిస్టులకు ఒక కేంద్రబిందువుగా, సమాచార మార్పిడికి, సమస్యల పరిష్కారానికి కార్యకలాపాలసక్రమనిర్వహణకుఎంతోఉపయోగపడుతుందని బి.ఆర్.ఎస్.పార్టీ విప్,ఎమ్మెల్యే కె.ఫై.వివేకానంద్, గాజులరామారం డివిజన్ పరిధిలోని శ్రీవెన్ ఎనక్లేవ్ కాలనీలో పాత్రికేయుల హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ వస్తున్న తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ టిజెయు నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది, ఈ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ కార్యాలయం జర్నలిస్టుల మద్దతుకు, యూనియన్ కార్యకలాపాలకు, సమావేశాలకు, సమావేశ స్థలంగా ఎంతో ఉపయోగపడుతుందని , టి ఆశయాలు, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే దిశగా ఇది కీలకమైన పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజెయు రాష్ట్ర అధ్యక్షులు కప్పురా ప్రసాద్ రావు, ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక ఎడిటర్ వి. సత్యం గౌడ్, ఐఎఫ్ డ్ల్యుజే జాతీయ ఉపాదేక్షుకు పెద్దాపురం నర్సింహా, జాతీయ కార్యదర్శి భరత్ కుమార్ శర్మ , కార్యదర్శి బింగి స్వామి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు జి.వి. రామకృష్ణ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్, ఎంఎన్ చారి, కిషోర్ చారి, సూర్య, రాము, కోటేశ్వర్ రావు, మహేష్, పర్వేజ్, రమేష్, వెంకటేష్,రజని, నాగమణి గార్లు, స్థానిక నాయకులు పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామి రెడ్డి, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు

# మిస్ వరల్డ్ కార్యక్రమాల వివరాలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 30:** మే 3 నుంచి 8 వరకు వివిధ దేశాల ప్రతినిధుల ఆగమనం.
శంషాబాద్ ఎయిర్ పోర్టుగా తెలంగాణ సంప్రదాయరీతిలో ఆహ్వానం.
మే 10న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవం.
జయ జయహే తెలంగాణ గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు.
108 దేశాల అభ్యర్థుల పరిచయ కార్యక్రమం.
మే 12న నాగార్జున సాగర్ బుద్ధవనం సందర్శన.
మే 13న చార్మినార్ సందర్శన, హెరిటేజ్ వాక్, లాడ్ బజార్ షాపింగ్, చౌముహల్లా ప్యాలెస్ లో విందు.
మే 14న వరంగల్ ఫోర్టు, వేయి స్థంబాల గుడి, రామప్ప సందర్శన.
మే 15న యాదగిరిగుట్టలో దర్శనం, చేనేత గ్రామం పోచంపల్లి సందర్శన.
మే 16న హెల్త్ టూరిజం %-% ఏఐజీ హాస్పటల్ సందర్శన,
మహబూబ్ నగర్ జిల్లాలో చారిత్రక పిల్లలమర్రి టూర్.
హైదరాబాద్ శివారు ఎక్స్ పీరియం ఎకో పార్క్ సందర్శన.
మే 17న గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్ ఫినాలే.
సాయంత్రం రామోజీ ఫిల్మ్ సిటీ పర్యటన.
మే 18న భద్రతపై కమాండ్ కంట్రోల్ సెంటర్ సందర్శన.
సాయంత్రం పాలనా కేంద్రం సచివాలయంలో కార్యక్రమం.
మే 21 శిల్పారామం.
**విక్టోరియా హోమ్ సందర్శన.**
మే 22 శిల్పకళావేదికలో టాలెంట్ ఫినాలే.
మే 23 హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్.
మే 24 మిస్ వరల్డ్ టాప్ మోడల్, ఫ్యాషన్ షో.
మే 26 బ్యూటీ విత్ పర్పస్, గాలా డిన్నర్.
మే 27 ఫైనల్ రిహార్సల్స్.
మే 31 మిస్ వరల్డ్ 2025 ఎంపిక, కిరీటధారణ- హైటెక్స్‌లో
జూన్ 2 రాజభవన్ లో గవర్నర్‌తో భేటీ.

# గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డుల ఎంపిక జాబితా సీఎంకు అందజేత

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 30:** తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డు 2014 నుండి 2023 సంవత్సరాలకు గాను గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డుల ఎంపిక జ్యూరి కమిటీ చైర్మన్ మురళి మోహన్ ఆధ్వర్యంలో అవార్డుల ఎంపిక జాబితాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందచేసిన దృశ్యం









# ప్రముఖ రియల్ ఎస్టేట్ మైరాసంస్థ కార్యాలయాన్ని ప్రారంభించిన, ఎమ్మెల్యేలు వివేక్, అరికెపూడి గాంధీ





**కుత్బుల్లాపూర్ - మే 30:(నవభూమి ప్రతినిధి)** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ మైరా హోమ్స్ వారి కొత్త కార్యాలయాన్ని 125-గాజులరామరం డివిజన్ పరిధిలోని కైలాష్ హిల్స్ కాలనీలో బి.ఆర్.ఎస్.పార్టీ విప్ ఎమ్మెల్యే శ్రీ కె.పి.వివేకానంద మర ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథులుగా ప్రారంభించారు. ఈ కార్యాలయం ద్వారా మైరా హోమ్స్ సంస్థ తమ హౌసింగ్ ప్రాజెక్ట్స్, ప్లాటింగ్ డీల్స్, ప్రాపర్టీ కన్సల్టెన్సీ సేవలను మరింత సమర్థవంతంగ వినియోగదారులకు అందించాలని వారు కోరుతూ, యాజమాన్యంవారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ రామిరెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం ఖాన్, చిన్న చౌదరి, బాబీ చౌదరి, నాగభూషణం, తెలంగాణ సాయి, రాములు గౌడ్, మహేష్, కర్ణాకర్, శివ నాయక్, ప్రసాద్, రవి, యాజమాన్య మేనేజింగ్ పార్టనర్స్ ఎందూరి సురేంద్ర, బీస నాగేశ్వర్ రావు, కర్ర సతీష్, పెద్దినేని వెంకట్ రావు పాల్గొన్నారు

# అంబీర్ చెరువును ప్రగతి నగర్ ప్రజలకు ఒక ఆహ్లాదకరమైన పర్యావరణ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

## బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - మే 30: (నవభూమి ప్రతినిధి)** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌లోని అంబీర్ చెరువును అభివృద్ధి పరిరక్షణ పనులపై సమీక్ష కోసం బి.ఆర్.ఎస్.పార్టీ విప్ ఎమ్మెల్యే కె. పి. వివేకానంద ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సంబంధితశఖా అధికారులు స్థానికనాయకులతో కలిసి సందర్శించారు. అభివృద్ధి పనులపై సమీక్ష.ఈ సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రగతి నగర్ నుండి వచ్చే మురికి నీటిని అంబీర్ చెరువులో కలవకుండా డైవర్షన్ చేసి శంషిగూడ ఔట్ లెట్ లో కలిపి చెరువును కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని, దీని కోసం రూ.90 లక్షలతో రూపొందించిన పనుల ప్రణాళికను త్వరగా చేపట్టి, రానున్న వర్షాకాలంలోపే నిర్మాణం పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. చెరువు నీటి నిల్వ సామర్థ్యం, శుభ్రత, ఫుట్‌పాత్, వాకింగ్ ట్రాక్ వంటి అభివృద్ధి అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. అంబీర్ చెరువును ప్రగతి నగర్ ప్రజలకు ఒక ఆహ్లాదకరమైన పర్యావరణ వనరుగా అభివృద్ధి చేయాలని వారు తెలిపారు. ప్రభుత్వం తరఫున అవసరమైన నిధులు, అనుమతుల కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలీ, ఇరిగేషన్ శాఖ డి.ఈ.ఈ. నరేంద్ర, ఏ.ఈ.ఈ. లక్ష్మీనారాయణ, కార్పొరేషన్ బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, నాయకులు సాంబశివా రెడ్డి, స్టాలిన్ రెడ్డి, శ్రీకర్ గుప్తా, అర్పిత ప్రకాష్, శిల్పా స్థానికులు పాల్గొన్నారు



# జీడిమెట్ల డివిజన్ పరిధి వెంకటేశ్వర కాలనీ(వెస్ట్)లో మంచినీటి మురికి నీరు కలుషితం

## పట్టించుకోని వాటర్ వర్క్స్ అధికారులు





**కుత్బుల్లాపూర్ - మే 30:(నవభూమి ప్రతినిధి)** మంచి నీటి లో మురికి నీరు కలుస్తున్నాయని కాలనీ వాసులు తెలియజేయడంతో వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి మంచి నీటిని పరిశీలించి సమస్యను వెంటనే పరిష్కరించాలని వాటర్ వర్క్స్ అధికారులనుకోరితదుపరినూతనంగా శాంక్షన్ అయి నిర్మాణంలో రోడ్డు పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించి కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మరియు కాంట్రాక్టర్ ను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో సతీష్ చక్రవర్తి, అంజనేయులు,నరేంద్ర,ప్రదీప్, సిద్ధిరాములు, రవీంద్ర, బాలరాజ్ యశ్వంత్,మహేష్,శ్యామ్,శివ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్- మే 30:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో గణేష్ రెడ్డి, రాజి రెడ్డి, ప్రవీణ్, సుధీర్, వెంకట్, సాయి, దుర్గాప్రసాద్ గార్లతో పాటు పాల్గొన్నారు

# కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేసిన కొలను హనుమంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - మే 30:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించబోయే కల్యాణ మండప భూమి పూజ కార్యక్రమం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం నిన్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ చౌరస్తాలో మొదట విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుండి కన్వెన్షన్ వరకు జై హింద్ ర్యాలీ అనంతరం కన్వెన్షన్, ప్రగతి నగర్ చౌరస్తాలో జై హింద్ సభ కార్యక్రమం విజయవంతంగా జరిగిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు 8 డివిజన్ల అధ్యక్షులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు

# చలో వరంగల్ విజయవంతం చేయండి



**కుత్బుల్లాపూర్ - మే 30: (నవభూమి ప్రతినిధి)** సూరారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అండ్ బాబు జగజీవన్ రామ్ భవనంలో ఈరోజు ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికార ప్రతినిధి సిలివేరి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఢిల్లీ కేంద్రంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మమ చేతులమీదుగా పద్మశ్రీ పురస్కారాన్ని తీసుకొని ఈనెల 31న వస్తున్న మందకృష్ణ మాదిగ కి పెద్ద ఎత్తున మాదిగ మాదిగ ఉపకులాలు అన్ని కుల సంఘాలు అనుబంధ సంఘాలు స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు భవిష్యత్ ప్రణాళిక వరంగల్ కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ సమావేశం ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు రాసమల్ల యాదగిరి మాదిగ జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసరం రమేష్ మాదిగ దళిత సంఘాల నాయకులు కాటం దేవయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్‌కు సన్మానాలు



**మేడ్చల్ - మే 30:(నవభూమి ప్రతినిధి)** ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ గా నియామకమైన నిత్యానందను కాంగ్రెస్ నేతలు ఘనంగా సన్మానించారు. మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణారెడ్డి ఆధ్వర్యంలో కమిషనర్ నిత్యానందను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, ఎన్ ఎస్ సి ఐ స్టేట్ జనరల్ సెక్రెటరీ మామిండ్ల రాహుల్ యాదవ్, మురళి గౌడ్, మైనార్టీ మండల అధ్యక్షులు పాషా, రాజ బొల్లారం మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, వెంకటేష్ గౌడ్ సురేష్ మహేందర్ నగేష్ గౌడ్, నరేష్, జనగాం నాగరాజు గౌడ్ మేడ్చల్ మండల యూత్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు. ఇదేవిధంగా రాజ బొల్లారం పాషా టీం ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ ను ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట నాగరాజు, మాజీ సర్పంచ్ డి నారాయణ గౌడ్, వెంకటేష్ సురేష్, నగేష్ గౌడ్ మహేందర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్ది ఉపేందర్ రెడ్డి మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ నేత



**తిరుమలాయపాలెం నవభూమి మే 30:** తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది ఉపేందర్ రెడ్డి గురువారం గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి పాలేరు నియోజకవర్గ యువ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి మరియు రాజారం గ్రామ కమిటీ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్ ఆయన పార్థీవదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతికి నిజాయితీకి నిలబడిన వ్యక్తి ఉపేందర్ రెడ్డి అని ఆయన మరణం రాజారం గ్రామస్తులకు తీరనిలోటని అన్నారు.బి.ఆర్.ఎస్ పార్టీ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్